జనాభా నియంత్రణ అందరి బాధ్యత



భూదాన్‌పోచంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : జనాభా నియంత్రణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారిణి శ్రీవాణి అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో అనేక అనర్థాలు వస్తాయన్నారు. జనాభా నియంత్రణకు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. అనంతరం జిబ్లక్‌పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం నోముల నాగమణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి, సూపర్‌వైజర్ శ్రీదేవి, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్‌బాబు, నాగమణి, వరలక్ష్మి, జానకి, గీత, సునిత, ఫార్మాసిస్ట్ ప్రదీప్, పల్లె దవఖానా డాక్టర్లు శ్వేత, సుమ, ఉమారాణి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : జనాభా నియంత్రణ అందరి బాధ్యతని మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది కరుణాకర్, సాంబులమ్మ, మరియమ్మ, స్వప్న, ఎల్లమ్మ, శిరీష, సక్కుబాయి, జయమ్మ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలకేంద్రంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, జనాభా పెరుగుదలతో కలిగే నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, నర్సింహ, దేవావర, కృష్ణారెడ్డి, యాకయ్య, సుగుణ, సుధారాణి, మమత, సందీప్, సురేష్, మమత, కవిత

కుటుంబ నియంత్రణ పాటించాలి

మోత్కూరు : కుటుంబ నియంత్రణ పాటించాలని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.హేమంత్‌కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్‌కుమార్ చిన్న కుటుంబం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ తాడూరి వెంకన్న, హెచ్ఈఓ భాస్కర్‌రాజు, పీహెచ్ఎన్ లక్ష్మి, సూపర్‌వైజర్ కృష్ణ, ఊర్మిల, ఏఎన్ఎం సైదమ్మ, పీఈటీ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : అవగాహన ర్యాలీ తీస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది



మోటకొండూర్‌లో..



మోత్కూరు : విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న చేనేత సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ హ్యాండ్లూమ్ వీవర్స్ మార్కెట్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా చిట్టిపోలు శ్రీనివాస్, తడక రమేశ్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా గుండు శ్రీరాములు, గౌరవ అధ్యక్షుడిగా భోగ విష్ణు, ఉపాధ్యక్షుడిగా సంగెం నవీన్, ప్రధానకార్యదర్శిగా నామాల శ్రీనివాస్, కోశాధికారిగా సూరెపల్లి జగదీశ్, కార్యవర్గసభ్యులుగా ఈపూరి భాను, రుద్ర క్రాంతి, గర్దాస్ కరుణాకర్, రుద్ర వినోద్, భోగ నటరాజ్, గుండేటి విజయ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో చేనేత నాయకులు భారత లవకుమార్, కస్తూరి సుదర్శన్, ఎన్నం శివకుమార్, పాలాది యాదగిరి, గంజి యుగేంధర్, గుండు ఉప్పలయ్య, ఈపూరి ముత్యాలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

చౌటుప్పల్ :మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో రూ. 5.36లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను గురువారం పంచాయతీ కార్యదర్శి బి.జ్యోతి ప్రారంభించారు. లింగోజిగూడెం గ్రామంలోని వ్యయంతో నూ తనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంటును గురువారం ఆమె ప్రారంభించారు. ప్రజలకు వాటర్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు బి.గోపి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

స్నేహితుడి కూతురు వివాహానికి సాయం

బొమ్మలరామారం(తుర్కపల్లి) : చిన్ననాటి స్నేహితుడి కూతురు వివాహానికి అతని బాల్య మిత్రులు రూ.40 వేలు విలువ చేసే బంగారం అందజేశారు. తుర్కపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1999–2000 బ్యాచ్ విద్యార్థుల్లో ఒకరైన సురేష్ కోట సురేష్ 15 ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కొన్ని రోజుల క్రితం అతని భార్య కూడా చనిపోయింది. వారి కూతురు శ్రావణి ఉంది. ఆమె వివాహం గురువారం జరిగింది. కాగా సురేష్ స్నేహితులు రూ.40 వేల విలువైన బంగారాన్ని శ్రావణికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు షేక్ బూరాన్, ఏ.అంజనేయులు, గోనే మధు, ఉపేంద్ర చారి, రఘు, లక్ష్మీనారాయణ, శ్రీను, బాల్‌రాజ్, శ్రీనివాస్, రవి, అప్జక్, జహంగీర్, సైదులు, రవీందర్, శ్రీనివాస్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు, సిబ్బంది సమ్మెని ర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు గత 6 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు భాస్కర్, ముత్తమ్మ, చంద్రకళ, శారద, గిరి, శంకర్, హరికృష్ణ, నరేశ్, కవిత, బాలస్వామి, రవి, సత్తయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సంతోషకు ఉత్తమ ఆశావర్కర్ అవార్డు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బుడ్డ సంతోషకు బెస్ట్ ఆశావర్కర్ అవార్డు లభించింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత్ కె.జెండగే చేతుల మీదుగా సంతోష అవార్డు అందుకున్నారు.

ఉత్తమ పీహెచ్ఎన్‌గా శారద

అడ్డగూడూరు : అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్ఎన్ గా విధులు నిర్వహిస్తున్న వి.శారదకు ఉత్తమ పీహెచ్ ఎన్ అవార్డు లభించింది. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంత్ కె. జెండగే చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ పాపారావు, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడారి శివ, సాయినాథ్,తోట రవికిరణ్‌నాయుడు, దిలీప్, కొత్త భరత్, ఎంజాల సందీప్, నిషాంగి మనీష్, రంజిత్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, పోలోజు శ్రీధర్‌బాబు, మున్సిపల్, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను గురువారం బీజేవైఎం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జనంపల్లిలో కేక్‌ను కట్‌చేసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సైదులు, బాత్క నరేష్, బైరు వెంకటేష్, ఎర్రబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోతుంది

- మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు



కేక్ కట్ చేస్తున్న మోత్కుపల్లి నర్సింహులు

ఆలేరురూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోయి బలహీనపడుతోందని మాజీ మంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్స్‌లో గురువారం మోత్కుపల్లి నర్సింహులు పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తోందని అన్నారు. నిరుద్యోగ భృతి అమలు చేసే ఆలోచన కనిపించడం లేదన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రైతు భరోసా, పెన్షన్ పెంపు, మహిళలకు రూ.2500 వంటి హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోతుందన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎండీ సలీం, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేశం, కర్రె ఎల్లయ్య, సాంబిరెడ్డి, ఆరె రాములు, ఇస్తారి, వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి, సంతోష్, వీరేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులను అరికట్టాలి



రామన్నపేట : కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

చౌటుప్పల్ : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. కోర్టు ప్రధాన ద్వారం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు వేణు, పరమేష్, జెల్ల రమేష్, మహిపాల్‌రెడ్డి, నర్సింహ, స్వాతి, జక్కర్తి శేఖర్, శ్రీశైలం, బాల్యం వెంకటాచలపతి, ఎలమోని శ్రీనివాస్, మోహన్, భిక్షమయ్య పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

రామన్నపేట : సిద్దిపేట జిల్లాలో ఓ న్యాయవాదిపై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం రామన్నపేట కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, కార్యదర్శి కేమ రామదాసులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం కేంద్రం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో హన్మంత్‌గౌడ్, గాలి లింగయ్య, సత్తయ్య, శ్రవన్, వెంకట్‌రెడ్డి, జగతయ్య, డేవిడ్, మొగులయ్య, యాదయ్య, బాలరాజు, దినేష్, స్వామి, రమేష్, రోసి, అజీజ్ పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని వరుణ పూజలు



మోత్కూరు : చుట్టుకాముడు ఆడుతున్న మహిళలు



సంస్థాన్ నారాయణపురం : అల్లందేవిచెర్వులో పూజలు చేస్తున్న గ్రామస్తులు



రామన్నపేట : వెల్లంకిలో..

మోత్కూరు : వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని పనకబండ గ్రామంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు చుట్టుకాముడు ఆడారు. ఈ కార్యక్రమంలో మహిళలు కారుపోతుల మంజుల, రాదారపు కల్పన, పార్వతమ్మ, కళమ్మ, సూదగాని మంజుల, బత్తిని సంధ్య, శోభ, నాగమ్మ, రమణా, లావణ్య, లక్ష్మి, సుజాత, లలిత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: వర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామ ప్రజలు గురువారం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. మహిలళలు కప్పకాముడు ఆడారు.

వలిగొండ : వరుణుడి కరుణ కోసం మండలంలోని కొచనపెల్లి గ్రామంలో గురువారం మహిళలు వరుణ దేవుడిని పూజిస్తూ బతుకమ్మ ఆటలు ఆడారు. కార్యక్రమంలో లావణ్య, శోభ, ధనమ్మ, వరమ్మ, లక్ష్మి, ఉత్తరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : వర్షాలు కురువాలని కోరుతూ గురువారం మండలంలోని వెల్లంకి గ్రామంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వరదపాయసం పారించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఎడ్ల సత్తిరెడ్డి, జువ్వగోని మధు, గుడ్డేటి నర్సింహ, పర్నె నాగలక్ష్మి, జువ్వగోని మల్లమ్మ, ఎడ్ల అంజమ్మ, యాదమ్మ, లక్ష్మమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి



చౌటుప్పల్ : కంపచెట్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



మోత్కూరు : పాటిమట్ల వైకుంఠధామం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని నివారణ చర్యలు చేపట్టాలంటే పంచాయతీల వద్ద నిధులు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. సమస్యలపై ఈనెల 22, 23తేదీలలో పంచాయతీల వద్ద, 25న ఆర్డీవో కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగదేవి సైదులు,నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, శ్రీనివాస్, వెంకటేశం,అలివేలు, మారయ్య, నర్సింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలోని వైకుంఠధామంలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాల్లో వైకుంఠధామాలు నిర్మించినప్పటికీ వాటిలో వసతులు కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, నాయకులు రాచకొండ కనకయ్య, కురుమేటి యాదయ్య, మెతుకు సాయిలు, మెతుకు శేఖర్, కొంపెల్లి గంగయ్య పాల్గొన్నారు.

పోలీసులపై చర్య తీసుకోకుంటే ఆమరణ దీక్ష

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య తదితరులు

యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ కార్యకర్తలను విచక్షణ రహితంగా కొట్టిన ఎస్ఐ, కానిస్టేబుల్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆమరణ నిరహార దీక్ష చేపట్టనున్నట్లు యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ కార్యదర్శి జనరల్ పాపట్ల నరహరి తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతోనే తమ పార్టీ కార్యకర్తల కళ్లలో కారం పోసి, విచక్షణరహితంగా కొట్టారని, డీసీపీ, ఏసీపీలకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చలనం లేదన్నారు. 10వ తేదీన హెచ్ఆర్‌సీలో కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ నెల 20లోపు పోలీసులపై చర్యలు తీసుకోకుంటే అదే రోజు నుంచి నిరహార దీక్ష చేస్తామని, 25వ తేదీ వరకు స్పందించకుంటే అమరణ నిరహార దీక్షకు పూనుకుంటామని తెలిపారు. దీక్షలకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత హాజరవుతారని పేర్కొన్నారు. పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకొని, కిరాయిలకు ఇస్తున్న దుకాణాలను తొలగించాలన్నారు. తాము పేదలకు వ్యతిరేకం కాదని, అధికార పార్టీ నాయకులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకమన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, గడ్డం చంద్రం, చిత్తర్ల బాలయ్య, బండి వాసు, దండబోయిన వీరేశం, వాసం రమేష్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : రిటైర్డ్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేఖల అనందం మాట్లాడుతూ పెన్షనర్లకు నగదు రహిత వైద్య చికిత్స అందించే ఈహెచ్ఎస్ స్కీంను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరీని 12 సంవత్సరాలు తగ్గించ కుడా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు తాండూరి కిష్టయ్య, కార్యదర్శి మల్లేశం, భీష్మారెడ్డి, మల్లయ్య, గోపాల్, రాంరెడ్డి, ప్రభాకర్, దావూద్‌అలీ, పాండురంగారెడ్డి, ప్రదీప్, నర్సింహాస్వామి, ప్రసాద రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు కోరారు. గురువారం కళాశాలలోని సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను, కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టల ఉదయ్, కంబాలపల్లి సాయికుమార్, గట్టు మల్లికార్జున్, మమత, క్రిష్ణవేణి, స్వప్న పలువురు నాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

14న ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : ఈనెల 14న పట్టణ కేంద్రంలోని ప్రియాంక ఆసత్రిలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్యురాలు శ్వేతప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నోట్‌బుక్స్ అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోనితుంబావి తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నో టు బుక్స్, సేష్టనరీ, మహనీయులు చిత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభా కర్, వినయ్, వీరయ్య, కార్తిక్, రామకృష్ణ, శివ, పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

రామన్నపేట : బీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను గురువారం టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడికి ..

రాజాపేట: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా నియామకమైన సట్టు తిరుమలేష్‌ను గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సెక్రెటరి జనరల్ భాస్కర్ గౌడ్, నాయకులు సంతోష్ గౌడ్, వీరేషం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు..

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామ్‌రెడ్డి, భూమండ్ల రవీందర్, భూమండ్ల సత్యనారాయణ, కొరటికంటి వినోద్‌కుమార్‌గౌడ్, కృష్ణయ్య, దానయ్య, విశ్వరూపం పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

భూదాన్‌పోచంపల్లి : బదిలీపై వెళ్తున్న మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బాల్తిని శ్రీనివాస్‌ను గురువారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై ఎంపీడీఓకు ఫిర్యాదు

రాజాపేట : మండలంలోని కాల్వపల్లి గ్రామా పంచాయతీ కార్యదర్శి ఎండీ ముస్తాక్ అమ్మద్ కేంద్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నాడని ఆరోపిస్తూ అతడిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చూస్తూ పలువురు బీజేపీ నాయకులు గురువారం ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నాయకులు లక్ష్మణ్, శేఖర్‌రెడ్డి, వినోద్, శంకర్, శేఖర్, నరేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఈర్లపెల్లి భిక్షపతి గురువారం మృతి చెందాడు. ఈ మేరకు అదే గ్రామానికి చెందిన పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని ఆమె అత్తమామ సత్యనారాయణ రెడ్డి రామనమ్మ జ్ఞాపకార్థం రూ.10 వేలు మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్య ఉపేందర్ రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చెరకు శివయ్య, నర్సింహ, ఈతాప రాములు, కొండే కిష్టయ్య, మంగ బాలయ్య పాల్గొన్నారు.

కౌలు రైతులకు రైతుభరోసా ఇవ్వాలి

బొమ్మలరామారం : కౌలు రైతులకు రైతు భరో సా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి మాటూరి భాల్‌రాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని మర్యా ల గ్రామంలో గురువారం కౌలు రైతుల సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం, సంగీ దయాకర్, గుండె రంగస్వామి, యాదగిరి, వెంకటయ్య, సురేష్ పాల్గొన్నారు.


గవర్నర్‌ను కలిసిన కళాబృందం



గవర్నర్ రాధాకృష్ణతో శారాజీపేట కళాకారులు

ఆలేరురూరల్ : రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణను బుధవారం ఆలేరు మండలంలోని శారాజీపేటకు చెందిన మిత్ర డప్పు కళాబృందం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో కళాకారులు కంతి దిలీప్, గణేష్, బాబు, ప్రశాంత్, శ్రీను, నరేష్, శేఖర్, హరిబాబు, సందీప్, అంజి, విక్రమ్ రామనర్సయ్య, శ్రీను నాగరాజు, ప్రశాంత్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రామానుజల రెడ్డి, అధికారులతో కలిసి డయల్ యువర్ మున్సిపల్ చైర్మన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ప్రజల నుంచి తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

దిండు లింగస్వామికి నివాళి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దిండు శశాంక్ తండ్రి దిండు లింగస్వామి సంతాపసభను గురువారం నిర్వహించారు. సంతాప సభకు మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాకరి రేణుకనర్సింగ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఐతరాజు భిక్షపతి, బత్తుల శ్రీశైలంగౌడ్, గునిగంటి మల్లేశ్, మల్లారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజు, పల్లెకాడి బస్వయ్య, కేసారం కృష్ణారెడ్డి, కొంతం వినయ్‌గౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి

భువనగిరిటౌన్ : నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ గురువా రం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ), ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిద్దేశ్వర్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో దోమల బెడదను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాల్వలను శుభ్రపరిచి దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కమిటీ పుల్కరం మల్లేష్, చాపల అంజయ్య, కన్నయ్య, నర్సయ్య, యాదగిరి, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్మార్గపు పాలన

– మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

గుండాల : రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ సంగి బాలకొమురయ్యను, పాము కాటుకు గురైన అదే గ్రామానికి చెందిన నిమ్మల మాధవరెడ్డిని గురువారం ఆమె పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరుద్యోగులు నిరసన తెలుపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పోలీస్ జులుంతో అణచి వేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, కె.రాములు, బాలమల్లు, నాగరాజు పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం

అడ్డగూడూరు : సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం గాదరి కిశోరకుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ఎస్ ఐ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, బాలెంల మహేందర్, మేకల పవన్, మల్లేష్, సాయికుమార్, మధుకర్, మధు, నిఖిల్, భారత్, శరత్ పాల్గొన్నారు.

'మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే'

మోత్కూరు : తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను చేయడం తగదన్నారు.